# ఎదురు చూసినది...?

## అరవింద

రాజేశ్వరి కోసం నిరీక్షిస్తూ కేశవ్ లేడీస్ హాస్టల్ విజిటర్స్ రూమ్‌లో కూర్చున్నాడు. ఒంటరిగా కూర్చుంటే అతనికి అనేక రకాలైన ఆలోచనలు వస్తుంటాయి. కొంతమంది అమ్మాయిలు తమకోసం వచ్చినవాళ్ళతో మాట్లాడుతున్నారు. సాయంత్రం [illegible] కొంతమంది గాలిలో తిరుగుతున్నారు. కేశవ్ అకస్మాత్తుగా అమ్మాయిలనుగురించిన ఆలోచనలో పడ్డాడు. అతడిని కదిలించింది వాళ్ళ అందాలు, నవ్వులు కాదు. ఈనాటి చదువులు, నాగరికతలను ఆధారం చేసుకున్న పరిస్థితులు.


"ఎంత అసహజంగా బ్రతుకుతున్నాము!.... ఈనాటి స్త్రీలు, పురుషులు కూడా. ఒక్కొక్క కాలధర్మం ఆ విధంగా నడిపిస్తుంది. పూర్వీకులు స్త్రీలను గృహానికే అంకితం చేశారెందుకు? విజ్ఞానం అపారమైనది. కనుక అసంతృప్తికి దారి తీస్తుంది. గృహిణి అయిన స్త్రీ విద్యావంతురాలు అయితే పురుషుడితో సమానంగా అన్వేషణలో మునిగి తన బాధ్యతలు నిర్వహించలేకపోతే కుటుంబ వ్యవస్థ యొక్క శాంతి క్షేమాలకే భంగం వాటిల్లుతుందేమో! గ్రీకుల కళాశిఖరారోహణానికి బానిసలు సోపానాలైనట్లు మన స్త్రీలు హిందూ నాగరికతకు తోడ్పడ్డారు కాబోలు. ఆ రకంగా కొంతమంది కళాజీవులు, జ్ఞానతృష్ణగలవారు ఆత్మహింసకి గురియై ఉంటారు. కాని సామాన్యంగా స్త్రీ యొక్క ప్రకృతి, స్వభావం గృహజీవనానికి అనుగుణంగా సృష్టించబడి ఉండాలి. ఇది అర్థం చేసుకోటానికి నేటి పరిస్థితులు ఆడవాళ్ళకు చక్కని అవకాశం. ఇప్పుడిప్పుడే స్త్రీలు స్వతంత్రాన్ని కొంచెం రుచి చూస్తున్నారు. ఈ నాగరికత అసంతృప్తికి దారితీస్తుందా! మళ్ళీ మానవుడు యంత్రాల్ని విసర్జించి ప్రకృతినే ఆరాధిస్తాడా! విజ్ఞానవతులయిన స్త్రీలు గృహనిర్వహణం ఉత్తమ బాధ్యత అని తెలుసుకుని తృప్తితో స్వీకరిస్తారా! మానవుడు పయనించి పయనించి మళ్ళీ మొదటికే వస్తాడు. భూమి గుండ్రం కదా! కాలంకూడా వృత్తాకారం కలదానిలాగే కనిపిస్తోంది...."

"చాలా ఆలస్యం చేశానా మామయ్యా?" అంటూ ఇంకో కుర్చీలో కూర్చుంటూ రాజేశ్వరి. కేశవ్ చూశాడు. రాజేశ్వరి వచ్చింది. తెల్ల జార్జెట్ చీర, తెలుపు పాప్లిన్ జాకెట్ వేసుకుని చాలా నీట్‌గా ఉంది. పెదవులమీద నవ్వు ఉన్నా కళ్ళల్లో నీడలా ఏదో దిగులు వ్యాపించి ఉంది.

"ఏవో ఆలోచనలు వస్తుంటే పది నిముషాలు గడిచాయని కూడా తెలియలేదు. రాజీ" అన్నాడు. ఒక్కసారిగా రాజేశ్వరి కేశవ్ ముఖంలోకి చూసింది.

"నేను చాలాసార్లు అనుకున్నాను మామయ్యా, రాజీ అని పిలవమని చెప్పాలని. నా ఫ్రెండ్స్ కూడా నన్ను ఇంట్లో అందరూ పిలిచినట్లే రాజీ అనే పిలుస్తారు. ఈమధ్య ఆ పేరు నాకెందుకో [illegible] కలిగిస్తోంది. నువ్వు రాజీ అనిపిలిస్తే ఎంతో హాయిగా అనిపించింది. అలా పిలిపించుకోవాలని ఉందని నీకెప్పుడైనా చెప్పానా, నాకు గుర్తులేదు." అంది.

కేశవ నవ్వాడు. అతను రాజేశ్వరికంటె పదేళ్ళు పెద్దవాడు. ఆ నవ్వులో ఆప్యాయత, వాత్సల్యం ఉన్నాయి. అతని మాటలలో చూపులలో నిదానం ఉట్టిపడుతూ ఉంటుంది. చేతులు టేబుల్ మీద [illegible] కప్పులు ముందుకు పెట్టాడు.



"అక్కయ్యకి నువ్వే ప్రథమసంతానం. నువ్వుపుట్టేముందర మీనాన్న కొడుకు పుట్టాలి అన్నాడు. నువ్వుపుట్టగానే మీ అమ్మ 'ఆడపిల్లా' అని ముఖం తిప్పేసుకుంది. తరవాత నీకు అబ్బాయి చొక్కాలు తొడిగేది. నిన్ను రాజా అని పిలిచేది. షర్టు, నిక్కరు వేసి క్రాఫ్ చేయించేది. గోలీలాడటం, సైకిలెక్కడం, గోడలుదూకటం నీకు గుర్తుఉంటాయి నిన్ను చూస్తుంటే వాతో సైకిల్ పందాలువేసిన రాజావిసా అనిపిస్తుంది" అన్నాడు.

"ఊహు. రాజు అనొద్దు మామయ్యా" అంది కొంచెం అలుకగా. రాజేశ్వరిని అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తూ ఆమె ముఖంలోకి చూశాడు కేశవ్. రాజేశ్వరి బల్లమీద ఆన్చిన తన చేతులకేసి చూపులు ప్రసరిస్తూ అమ్మకోరిక నెరవేర్చాలని, అంతపట్టుదలతో మెడిసిన్‌లో చేరాను, ఇప్పుడు ఈ రెండేళ్లు లేని దిగులు ఏదో వేధిస్తోంది మామయ్యా. నాకేం తక్కువ! ఇంట్లో చదువుకోడానికి వీలుగా ఉండదు, కాలేజీ దూరమనీ అనుకుంటే హాస్టల్ లో జేర్పించారు నాన్న. నాకు మార్కులుకూడా బాగానే వస్తాయి. ఎందుకో దిగులు నాకేం అర్థంకాదు" అంది. రాజేశ్వరి సన్నగా ఉంటుంది. ఎక్కువ పొడుగుకాదు. కళ్ళు పెద్దవి. చిన్నపిల్లలా అమాయకంగా కనిపించే ముఖం. రాజేశ్వరి మీద జాలివేసిందతనికి.

"మొన్న ఒకరోజు బీచ్ కి వెళ్లాను. కెరటాలు చంద్రుడిని అందుకోటానికి తహతహలాడుతున్నాయని వర్ణిస్తారు కవులు. నాకేమనిపించిందో తెలుసా! ఈ అల్లరిపిల్ల ఆకాశరాజులాగ ఉండాలని ఎగురుతూ వృథాప్రయత్నం చేస్తోందని. కాని సముద్రము, ఆకాశము — దేనిలోఉండే గాంభీర్యమూ, అందము విడివిడిగా రెండింటిలోనూ ఉన్నాయి కదూ" అన్నాడు.

"సముద్రాన్ని అల్లరిపిల్లతో పోల్చావా" అంటూ రాజేశ్వరి నవ్వేసింది. నా మాటలు అర్థంచేసుకోలేదు అనుకున్నాడు కేశవ్. అతడి పెదవులమీద నవ్వు అణిగిపోయింది. తరవాత కులాసాకబుర్లు అయ్యాక అతను వెళ్లిపోయాడు.

*   *   *

రాజు ఎందుకు దిగులుగా ఉంటోంది! ఇది కేశవ్ ఆలోచన.

"రాజు ఎందుకో దిగులుగా కనిపిస్తోంది అక్కయ్యా" అన్నాడు కమలమ్మతో.

"పరీక్షలకి చదువుతోందేమో! అయినా ఈమధ్య దానినిచూస్తే దానికి చదువు ఆపించి పెళ్లిచేసే నయమేమో అనిపిస్తోంది. ఏమి మనుషులమో, ఒక అభిప్రాయం పెట్టుకోటానికి వీలులేదు. అది నెరవేరుతుందని లేదు. మెడికల్ స్టూడెంట్స్ దానితోటివాళ్లెంత సరదాగా తిరుగుతారు! దాని కళ్లలో దిగులు నాకూ కనిపించింది. దసరాలకి అక్క వచ్చిందని ఉష ఎంత సరదాపడింది. అదేమో సినిమాకి రమ్మన్నా కదలదు పేరంటాళ్ళు వచ్చినా రాదు. ఆ మేడగదిలో కుర్చీ వేసుకుని చేతిలో ఒకనవల, ఎక్కడో చూపులు. దీనిని బలవంతంగా చదివిస్తున్నామా అనిపించింది."

"నాకూ అట్లాగే అనిపించింది" అన్నాడు కేశవ. కొంచెంసేపు ఊరుకుని కమలమ్మ, "ఆదివారం తప్పకుండా ఇంటికి రమ్మని చెప్పు. ప్రసాద్ వాళ్లివాళ్ళకి కబురుచేశాము. నువ్వు వెళ్లినప్పుడు రాజుతో మళ్ళీ ఒకమాటు చెప్పు అది అతనంటే కొంచెం ఇష్టం చూపిస్తోంది. పొనీ కుదిరితే పెళ్ళి చేస్తాము. పిల్లల సంతోషంకంటేనా, నా అభిలాష! అది డాక్టర్ కావాలని ఎన్నో కలలు కన్నాను. దానికిష్టంలేని భారం నెత్తిన వెయ్యటం అన్యాయమవుతుంది.

"కొడుకులాగ పెంచావుకాని, కొడుకును కానని గుర్తుచేస్తోంది. అంతే అక్కయ్యా!" అన్నాడు కేశవ్ నవ్వుతో.

*

"మీ అమ్మ నిన్ను ఆదివారం తప్పకుండా రమ్మని చెప్పింది. తెలుసుకదూ, ప్రసాద్ వాళ్ళు నిన్ను చూడటానికి వస్తారుట" అన్నాడు. రాజేశ్వరి సిగ్గుపడింది.

"అతను, వాళ్ళచెల్లెలు ప్రమీల ఇవాళ ఇక్కడికివస్తున్నారు. నువ్వెప్పుడైనా అతడిని చూశావా?" కళ్ళతో ప్రశ్నిస్తూ అడిగింది.

"శనివారం సినిమాదగ్గర నువ్వు, సరోజా మాట్లాడుతున్నది అతనితోటేనా?" అన్నాడు. రాజేశ్వరి తన చూపులను మళ్లించుకుంది.

"మాటినీషోకి నువ్వూవచ్చావామామయ్యా! ఔను. సరదాగా ఉంటాడు. అదిగో వస్తున్నారు" అంది. ప్రమీల, ప్రసాద్ వచ్చి ఇంకోరెండు కుర్చీలు ఆక్రమించుకున్నారు. కేశవ్ ప్రసాద్ మాటలీ, ... కలీ, గను



నిస్తున్నాడు. రాజేశ్వరి ప్రసాద్ వైపు చూసినప్పుడు ఆమెబుగ్గలు ఎర్రపడటం, కళ్ళలోకి కాంతి రావటం అతను చూశాడు. ఇతనిలో ఏమిచూసి రాజేశ్వర ముగ్ధురాలవుతున్నది అని అతడు నవ్వుకున్నాడు. వాళ్ళు వెళ్లిపోయాక,

"ప్రసాద్ నిన్న సినిమాలో ఉమాబాలతో కనిపించాడు. అతనికి చాలామంది ఫ్రెండ్స్ ఉన్నట్లున్నారే" అన్నాడు.


రాజేశ్వరి తన ముఖంలోని భావాలేవీ కనపడకుండా ప్రయత్నం చేస్తూ—

"అతను చాలా సరదాగా ఉంటాడని చెప్పాను కదుమామయ్యా" అంది.

"ఒకసారి ట్రైన్‌లో నేను, అతనూ ఒకే కంపార్ట్‌మెంట్‌లో ఎక్కాము. బెడ్డింగ్, సూట్‌కేస్ తీసుకువస్తూ ఎదురుగావచ్చే ఐదేళ్ల


# 1961 జనాభా లెక్కలు

## ఫిబ్రవరి 10—మార్చి 5




మీ వీధిగుమ్మం గోడపై యిటువంటి సంఖ్య ఒకటి మీరు యీసరికే చూచివుంటారు, లేదా త్వరలోనే చూస్తారు.

రానున్న జనాభా లెక్కలలో మీరు యీ సంఖ్యతోనే గుర్తింపబడుతారు, లెక్కింపబడుతారు. కాబట్టి జనాభా లెక్కలలో యిదే మీ సంఖ్య అన్నమాట. ఈ సంఖ్య చెరిగిపోకుండా, ఎలాంటిదలా వుండేలా తప్పక చూడండి. జనాభా లెక్కల సేకరణ కార్యక్రమానికి అన్నివిధాలా యితోధికంగా సహాయం చేయండి.

మీరిచ్చే ఏ సమాచారమైనా అతి రహస్యంగా వుంచబడుతుంది, పూర్తి రక్షణ యివ్వబడుతుంది.

భారత ప్రభుత్వ ప్రకటన

DA 60/459

పిల్లని తోసేశాడు. ఒకావిడ బెడ్డింగ్ వేసుకుని పడుకుంది. చోటు చెయ్యమన్నాడు. ఆవిడ ఒప్పుకోలేదు. ఆవిడతో వాదనకి దిగాడు. ఎంత తొందరపాటు!"

"ప్రతిమనిషికీ ఏవో బలహీనతలుంటాయి కదు మామయ్యా!"

"శంకర్ చెప్పాడు. ప్రమీల స్నేహితురాండ్రందరితోటి అతను సరదాగా కబుర్లు చెపుతాడుట. కాని తన చెల్లెల్ని తనస్నేహితులెవరితోటి మాట్లాడనీయడుట. ప్రమీల చదువుకోవటం అతడికేమీ ఇష్టంలేదుట."

"నా మటుకు నాకు ఈ చదువులకు అర్థం లేదనిపిస్తుంది. ఇంక నేను చదవలేననిపిస్తోంది మామయ్యా. ఈమధ్య" అంది భారంగా.

"శంకర్, ప్రసాద్ చాలా స్నేహంగా ఉంటారని నీకు తెలుసనుకుంటాను. ఎక్కడికి వెళ్ళినా, సినిమాలకి, షాపింగ్‌కి, ప్రతి చోటకూ శంకర్‌ని బలవంతంగానైనా లాక్కుపోతాడుట ప్రసాద్. ఈమధ్య శంకర్‌కి మలేరియా వచ్చింది. రూమ్‌మేట్ కదా! జ్వరంగా ఉందా, అయితే క్లాస్‌కి రావా అని వెళ్ళిపోయాడుట." అన్నాడు కేశవ్. రాజేశ్వరి ముఖంమీదే అతడి చూపులు కేంద్రీకృతమయి ఉన్నాయి. రాజేశ్వరి అట్లాగే తలవంచుకుని బల్లమీద వేళ్ళతో విరాటుతూ కొంచెంసేపు మాట్లాడకుండా కూర్చుంది.

"నేననుకుంటాను మామయ్యా, చిన్నతనంలో విన్నవీ, చదివినవీ కథలూ, కబుర్లూ మనకేవో ఆదర్శాలు, వ్యామోహాలు కల్పిస్తాయి. దేశసేవ, ప్రేమ వివాహం ఇటువంటి ఉద్దేశాలెన్నో కలుగుతాయి అప్పుడు బ్రతుకంతో తీయగా, మహోత్తమంగా, ఉత్సాహపూరితంగా ఉంటుంది. కాని టిన్న గడుస్తూ, యథార్థాలని అర్థం చేసుకుంటుంటే ఇవన్నీ భ్రమలు, జీవితం ఎడారివంటిది అనిపిస్తుంది. ఇటువంటి జీవితానికి నియమాలేమిటి? ఇంత గాంభీర్యమెందుకు? అల్పాయుష్కురాలయిన ఈ జీవితంలో సిద్ధాంతాలనీ, ఆశయాలనీ పెట్టుకుని ఆనందాన్ని దూరం చేసుకోవటం కాలాన్ని వ్యర్థం చేయటం కాదా! నాకు రిస్సరెక్షన్ నవల గుర్తువస్తుంది. ఇప్పుడు ఈ రెండవ స్టేజిలో నేనున్నానేమో అనిపిస్తుంది. ఎవరి కష్టసుఖాలు వారివి కాని, ఇంకొకళ్ళు పాలు పంచుకోగలరంటావా? ఇటువంటి సందేహాలకి సమాధానం దొరకక మనసు భారంగా ఉంటుంది మామయ్యా" అంది. కేశవ్ వెంటనే ఏమీ మాట్లాడలేదు. కొంచెంసేపు మౌనంగా కూర్చున్నాడు. తరవాత వెళ్ళటానికి లేస్తూ "ఆదివారం తప్పకుండా, అమ్మ గుర్తు చెయ్యమంది" అన్నాడు.

* * *

ఆ రోజు ఆదివారం. రాజేశ్వరిని చూడటానికి పెళ్ళివారు వస్తారు. రాజేశ్వరి అద్దం ముందు నిలబడి జడలు అల్లుకుంటోంది. ఉష దగ్గరే నిలబడి ఉంది. ఉషకి మొదటి నుంచీ అలంకరణమీద మోజు. అసలు పెంపకంలోనే రాజేశ్వరికి, ఉషకి తేడా ఉంది. తల్లి కమలమ్మ మొదటినుంచీ రాజేశ్వరి చదువు విషయంలోనూ, పుస్తకాలమీద శ్రద్ధ తీసుకునేది. ఉష తోటి ఆడపిల్లలతో బొమ్మల పెళ్ళిళ్ళు చేస్తూ, ఆడుకుంటూ తిరిగేది. కొత్తరకం నగవస్తే వెంటనే ఆవిడ ఉషకి అనగ చేయించేది. అడిగి, పేచీ పెట్టి రకరకాల పరికిణీలు కుట్టించుకునేది ఉష. రాజేశ్వరి తల్లి నేమీ అడిగేదికాదు. ఏమీ అనుకునేదికాదు తాను ఈ కోరికలన్నింటికి అతీతురాలు అన్నట్లు ఉండేది. లైబ్రరీ నుంచి మామయ్య తెచ్చుకున్న ప్రతిపుస్తకం చదివేది. మామయ్యతో సైకిల్ పందాలు వేసేది. సినిమాలకి వెళ్ళటం, క్రికెట్ గురించి చర్చించటం, ఇవి రాజేశ్వరి సరదాలు. "నేను పెళ్లి చేసుకోను. డాక్టర్ నవుతాను. స్వతంత్ర జీవనం గడుపుతాను" అనేది

ఇవేళ రాజేశ్వరికి అలంకరించుకోవాలని కోరిక పుట్టింది. అలంకరించుకోటానికి సిగ్గుపడుతోంది. తల్లి బలవంతం చేస్తే నగలు పెట్టుకుందామనుకుంది. కమలమ్మ వచ్చి ఒంటిపేట గొలుసు, గాజులజత ఇస్తూ "నెక్లెస్ వేసుకోవా?" అని అడిగింది రాజేశ్వరి "ఊహు" అంది మనసులో సిగ్గు కోరికను అణిచి వేస్తుంటే. ఆ గదిలోనే కూర్చున్న కేశవ్‌తో "దానికి మొదటినుంచీ నగలంటే ఇష్టంలేదు" అని ముస్తాబవటానికి వెళ్ళిందావిడ. జడలు అల్లుకుంటున్న రాజేశ్వరిని చూసి "అయితే ఇవేళకూడా మీ మెడికల్ కాలేజి పిల్లలాగే ఉంటావా?" అని అడిగింది ఉష. ఉష మెడలో నెక్లెస్ అందంగా కనిపిస్తోంది. చెవులకు ముత్యాల దుద్దులు. చేతులకు బంగారు గాజులమధ్య రంగురంగుల గాజులు మెరుపులీనుతున్నాయి. వదులుగా అల్లుకుని వొంకులు తిరిగిన జడలో పువ్వులు నవ్వుతున్నాయి. ఉష ఎంత కళగా ఉంది! ఇదివరకెప్పుడూ చెల్లెలి ముస్తాబు చూసి నవ్వుకునేది రాజేశ్వరి. ఇవేళ తనకేమీ నగలు లేవని బాధపడుతోంది. బొమ్మ అమ్మతో దెబ్బలాడి తనకు చిన్నప్పుడు చెవులు కుట్టించింది. కాన్వెంట్‌లో జేరాక తను మామయ్య సైకిల్ మీద కంసాలి దగ్గరకు వెళ్లి చెవుల రింగులు తీయించుకుంది. తర్వాత తనకి అమ్మ ఏ ఆభరణాలూ చేయించలేదు. దానికి రాజేశ్వరి బాధపడలేదుకూడాను. అందరు ఆడపిల్లలలాగ అలంకరించుకుందాము అనే కోరికే ఉండేదికాదు. ఇంటర్ పాసయితే, నాన్న వాచ్ కొని పెట్టారు. ఆ కానుకే తనకి అపరిమితానందం కలుగజేసింది. ఇప్పుడు ఈ బాధఎందుకూ! చెల్లెలి ప్రశ్నకి జవాబుగా "నేను నీకంటేకి


డాక్టరుగా వుండండి!

ఇంటివద్దనున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజినుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC C LLEGE.
(A.M.W) Jullundur City.



# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈవ్యాధి, తనబంధంలో చిక్కినవారిని ఆరోజు కారోజు మృత్యువునకు ఆసన్నని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడలలో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు ఎండుట, గురదలు, కాళ్ళలో పగుళ్ళు, తూకం తగ్గడం, శరీరమంతా పొక్కులు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ చారమ్" మాత్రలు వాడి అనేక వేల మంది తమబాధలనుండినివారణపొంది మృత్యుకరాళముపుండి రక్షింపబడిరి. "వీనస్ చారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనాని వైద్యవిధానం ప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహముతగ్గి... పలుమారు మూత్రవిసర్జన చేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణయగును. కొద్ది రోజులలోనే మీకు పగానికిపైగా స్వస్థత చేకూరిన టనిపించును. "వీనస్ చారమ్" కొద్దివ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేక పథ్యము లేదు. నిరాహారముతోనుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును. వివరములుగల ఇంగ్లీషుకరపత్రములు అడిగిన వారికి ఉచితముగా పంపబడును.

వెల : 50 మాత్రల సీసా రు. 6-75. ప్యాకింగు పోస్టేజి ఉచితము. లభించు స్థలము :

Venus Research Laboratory (A. P. W)
P O Bcx No 587, Calcutta.

విచిత్రంగా కనిపిస్తానుకే ఉషా?" అనడిగింది. "నువ్వుబాగుంటావు, నగలు పెట్టుకుంటే ఎట్లాగుంటావో చూడాలనిపిస్తుంది; రాజక్కా! నీకు నగలంటే చిరాకు" అంది ఉష.

ఆమాటలకి రాజేశ్వరి ముఖం చిన్నబోయింది.

బీరువా తెరిచి దంతపుపెట్టె తీసుకువచ్చి "నేను జూకాలు పెట్టుకుంటాను. నువ్వు నా ముత్యాలదుద్దులు పెట్టుకోవాలి" అంది ఉష. తన చెవివి తీసిఇచ్చింది. రాజేశ్వరి వాటివైపు చూసింది. ముత్యాలమధ్య కెంపు మెరుస్తోంది. ముద్దుగా, అందంగా ఉన్నాయి దుద్దులు. అక్క మౌనంగా ఉండటంచూసి, చెవులకు పెట్టడానికి ప్రయత్నించింది ఉష. దుద్దుల కాడలు లావుగా ఉన్నాయి. పట్టలేదు. "అవి పట్టవు ఉషా" అంది రాజేశ్వరి సన్నగొంతుకతో. ఉష అక్కని పెళ్లివారు చూడటానికి వస్తారు అనే సరదాలో ఉంది. రాజేశ్వరి పరిస్థితి ఏమిటో ఉషకి తెలియదు. "ఛా, అక్కా చెవికన్నాలు చూడు ఎంత సన్నగా ఉన్నాయో! నీకే సరదాలేదు. చెవులకేమీ లేకపోతే ఏం బాగుంటుంది. నగలంటే నీకంత అయిష్టమెందుకో నాకు అర్థంకాదు. పోనీ, స్ప్రిట్స్ తెప్పిస్తానుండు" అని ఉష వెళ్లిపోయింది. అప్పటిదాక అణచుకున్న ఆవేదన రెండు బిందువులుగా కనుకొలకుల్లోకి జారింది. "చెవులకి ముక్కు

# ఎదురుచూసినది

లక్క కన్నాలు పోడిపించుకోవటమేమిటని తను క్లాస్‌మేట్స్‌ని వేళాకోళం చేయటం గుర్తువచ్చింది రాజేశ్వరికి. ఇప్పుడు మెడలో నెక్లెస్ వేసుకోవాలని, చేతులకి రంగురంగుల గాజులు వేసుకోవాలని తల బరువుగా పూలు పెట్టుకోవాలని కోరిక సన్నగా కొటువేస్తోంది. తను ఇవేళ అమ్మని వాటికోసం అడగలేదు. ఇప్పుడు తను వేసుకున్న బంగారు గాజులజత, ఒంటిపేటగొలుసు, జెడలో గులాబీలజంట తన అభిమానాన్ని ఆక్షేపిస్తున్నాయి.

*   బ   *

ఆరోజు రాజేశ్వరి పుట్టినరోజు. ఇంటికి వచ్చింది. తలంటిపోసుకుని కొత్తచీర కట్టుకుంది. ఉష కాలేజీకి వెళ్లింది. తల్లి పిండివంట చేస్తోంది. రాజేశ్వరి మేడగదిలో ఒంటరిగావుంది కిటికీదగ్గర నిలబడి ఆకాశంలోకి చూస్తోంది. "ఆకాశంలో మేఘాలు కదిలిపోతున్నట్లే తన జీవితంలో సంవత్సరాలు దొర్లిపోతున్నాయి. తను దేనికోసమో ఎదురుచూస్తోంది. తనకది దూరమైపోతున్నట్లు ఆవేదన అధికమౌతోంది. జీవితంలో వాన లేదు, ఎండలేదు. అన్నీ మబ్బులు, మబ్బులు... తను ఎదురుచూస్తున్నది ఏమిటి?..." కేశవ్ ఆగదిలోకి వచ్చేదాకా రాజేశ్వరి ఆలోచనలలో చలనరహితంగా అక్కడే నిలబడివుంది.

"రా మామయ్యా" అంది కేశవ్‌ని చూసి. కేశవ్ ఒక కుర్చీని రాజేశ్వరి సమీపంలోకి లాక్కుని కూర్చున్నాడు.


"ఇంకా దిగులుగానే కనిపిస్తున్నావ్ రాజూ. ఆసంబంధం కుదరలేదని నీకుబాధగా ఉన్నట్లుంది" అన్నాడు తలపైకెత్తిచూస్తూ.

"కట్నాలు, లాంఛనాల దగ్గర భేదం వచ్చిందికాదు మామయ్యా. అమ్మాయి నచ్చలేదన్నారట" జాలిగా, సన్నగా నవ్వింది రాజేశ్వరి.

"నువ్వు దిగులుపడకు రాజీ. ఈ కారణంగా నువ్వు దిగులుపడటం అనవసరం. "ఏదో వాళ్ళు రమ్మన్నారని చూడడానికి వెళ్లాం. పెళ్లిచూపులకికూడా నర్సులాగే తయారయింది. మా అమ్మకి నచ్చలేదు. మనిషిలో చలాకీతనం, హుషారు కనిపించవు. మొగరాయుడులా ఉంటుంది. ఆ అమ్మాయి నాకు చాలారోజులనుంచీ తెలుసు. కాబోయే భార్యలో మనం కోరుకునేది ఈ లక్షణాలు కాదుకదా" అన్నాడుట శంకర్ తో. దీనిని బట్టి నువ్వు అతడని అర్థంచేసుకుంటావని చెప్తున్నాను నిన్ను బాధపెట్టాలనికాదు" అన్నాడు. రాజేశ్వరిముఖం జేవురించింది. కళ్ళు ఆర్ద్రాలవుతుంటే ముఖాన్ని పక్కకు తిప్పుకుంది.

"అతనిలో బలహీనతలన్నింటినీ సహిద్దా


శబ్దగ్రహణంలో విశేషపురోగతి



Model-210 KWK-W
Price Rs. 540/-Plus taxes



మెట్జ్ రేడియో

ప్రింటెడ్ సర్క్యూట్ తో

- గిల్టు అలంకరణములతో అందమైన వెనీర్డ్ పెట్టె
- ఆరు కొత్త ట్యూబులతో హైసెన్సిటివిటీ సెలక్టివిటీ
- అయిదు స్ప్రెడ్ బ్యాండ్స్
- ఫ్యాన్‌షైప్ ట్యూనింగ్ ఇండికేటర్ వ్యాపార భోగట్టాలు కోరబడుచున్నవి

హై-ఫై. రిప్రొడక్షనుకు శీతోష్ణస్థితి కనుగుణముగా రూపొందింపబడినది.

పశ్చిమ జర్మనీ సహకారముతో ఇండియాలో తయారుచేయబడినది.

Sole Distributors METRO MUSICS
545—Kalbadevi Road, Bombay-2. GRAM. METMUSICS.

తూర్పు, పశ్చిమగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
హిందుస్తాన్ ఏజన్సీస్, 24/225 ఏ, దానవాయిపేట, రాజమండ్రి.
కృష్ణాజిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్ర ఎలక్ట్రిక్ హౌస్, పార్కురోడ్, విజయవాడ-1.

మనే అనుకున్నాను. నాపట్ల అతను ఇంత అభిమానంతంగా ఉంటాడని నేను ఎప్పుడూ ఊహించలేదు" అంది.

"శంకర గారింటికి వెళ్లినప్పుడు ప్రసాద్ తల్లి గోలపెడుతుందిట ఇతనితో. తండ్రి పోయినప్పటినుంచి డబ్బు వ్యవహారాలన్నీ ఇతనే చూస్తున్నాడు. తన సరదాలకు విచ్చలవిడిగా ఖర్చుపెట్టుకుని తల్లి ఏమి అడిగినా వినిపించుకోడుట. అతని స్వభావం నాకు నచ్చలేదు రాజీ. ఇప్పుడు చెప్పినా నీకు నామీద కోపంరాదుకదూ" అన్నాడు నవ్వుతూ. రాజేశ్వరి తల అడ్డంగా వూపుతూ 'లేదం'ది. ఆమె మనసులో భారం తగ్గినట్లు ఒకసారి గట్టిగా ఊపిరి పీల్చి వదిలింది. అతనికి ఫలహారం తెచ్చిపెట్టింది.

ఫలహారం తినటం అయ్యాక "ఈసారి నీ పుట్టిన రోజుకి నేను ఏమి తెచ్చానో తెలుసా?" అన్నాడు కేశవ్ పాంట్ జేబులో చెయ్యి పెడుతూ. రాజేశ్వరికి పుట్టిన రోజు నాడు ఒక పుస్తకమేదైనా ఇవ్వటం అతనికి అలవాటు. కాని ఈసారి అతను ఫాన్సీ షాపుల్లో అమ్మే ముత్యాల గుగ్గులు తెచ్చాడు. వాటి ఖరీదు ఏ రెండు రూపాయలో ఉంటుంది. అంతే. రాజేశ్వరిలో ఆ క్షణంలో ఆశ్చర్యం, దానివెంట సిగ్గు కలిగాయి.

"నా కెందుకు మామయ్యా, అవి" అంది అతడి కళ్లలోకి చూస్తూ.

"ప్రపంచంలో ఇన్ని మార్పులు వచ్చాయి కాని స్త్రీ ప్రకృతిలో మార్పు రాలేదు" అన్నాడు కేశవ్ నవ్వుతూ. తన చేతిలో ఆ వస్తువుల్ని పరీక్షిస్తూ మళ్లీ నవ్వాడు.

"నీ మాట నిజమేనా?" అని ప్రశ్నిస్తున్నట్లుందా నవ్వు. "నాదగ్గర నువ్వు ఏమీ దాగలేవు" అన్నట్లుందతని నవ్వు. కేశవ్ హఠాత్తుగా నవ్వు ఆపి,

"నువ్వు ఇదివరకు రాజువు కావు, రాజీ" అన్నాడు కళ్లెత్తి చూస్తూ. రాజేశ్వరి మెల్లగా కనులు వాల్చి అతడి చేతిలోని వస్తువుల్ని తీసుకుంది.

"నాకు పట్టవేమో!" అంటూనే చెవులకు గట్టిగా గుచ్చింది. వాటికి సన్నటి కాడలు ఉండటంవలన తేలికగా చెవిలోకి దిగింది. రెండు చెవులకీ పెట్టుకున్నాక చెంపలకి రెండు చేతుల్నీ చేర్చుకుని కేశవ్ వైపు నవ్వుతూ చూస్తూ కూర్చుంది.

"బాగున్నాయి" అన్నాడు కేశవ్ తన వాలు కుర్చీలో వెనకకి చేరగిలబడి.

"ఆ రోజు నీవన్న మాటలు గుర్తున్నాయా? నిజమే. జీవితాన్ని అర్థంచేసుకుంటుంటే సముద్రంలో కొట్టుకుపోతున్నట్లు, శూన్యంలో ఊగుతున్నట్లు తుఫానులో చిక్కుకున్నట్లు ఉంటుంది. జీవితంలో గమ్యమేమిటో తెలియకుండా నిర్ణయాలు చేసుకుని పొరపాట్లు చేయటం ఆ వయసులోనే సంభవిస్తుంది. జీవితం చాలా పరిమితమైంది. కనుకనే ఆశయాలతో, సిద్ధాంతాలతో దానిని సుందరతరంగా మలచుకోవాలి. ఈ కృషిలోనే తృప్తి, ఆనందం లభిస్తాయి. పొరపాట్లు దిద్దుకోగల అవకాశం జీవితంలో దొరకటం కష్టం. అవసానదశలో, మానవుడికి మిగలవలసినది తృప్తితో కూడిన ఆనందం. ఆనందమనేది ఆవేశంలో, తేలికగా లభ్యమయ్యే వస్తువు కాదు. కష్టసాధ్యమైనది. అంతేకాదు, ఒకరి కష్టసుఖాలలో ఇంకొకరికి పాలుంది. ఎవరి కష్టసుఖాలు వారివే అనుకుని మానవుడు బ్రతుకలేడు. సహజంగా సానుభూతి అనేది మనుష్యుల్లో ఉంది" అని కుర్చీలోనుంచి లేస్తూ "నీకు దిగులు పెట్టుకోవలసిన కారణాలు ఏమీ లేవు. చక్కగా చదువుకో" అని వెళ్ళిపోయాడు.

తరువాతకూడా రాజేశ్వరి అక్కడనుంచి కదలలేదు. అమ్మకూడా గుర్తించలేని తనలోని మార్పు, దిగులికి కారణం మామయ్య తెలుసుకున్నాడు. ప్రసాదంటే మామయ్యకి ఇష్టంలేదు. తన చేష్టలమీద ఒకకన్ను వేసే ఉంచాడు. ప్రసాద్ ప్రవర్తనని ఎంత నిశితంగా పరిశీలించాడు! తనేదో వ్యామోహంలో పడి మామయ్య చెప్పినవిషయాలను విమర్శించలేకపోయింది. తను ఎవరిని పెళ్ళి చేసుకుంటే మామయ్యకేమిటి? నామీద ఎందుకతనికంత వాత్సల్యం? ఇదివరకటి మామయ్యేనా ఈ మామయ్య. నువ్వు పూర్వపు రాజువు కావు రాజీ అన్నాడు. అతను నాలో కొత్తగా మొలకెత్తుతున్న కోరికల్ని స్త్రీ సహజమైన వాంఛల్ని గుర్తించాడన్నమాట. ఇదివరకు ఎప్పుడూ నేను మామయ్యని ఇట్లాగ అర్థం చేసుకోలేదు" అనుకుంది.

గదిలోకి చీకట్లు వస్తున్నాయి. అప్పుడు లేచి లైటువేసి ఉత్తరం వ్రాయటం మొదలు పెట్టింది.

నువ్వు ఇదివరకు లాగ ఒక స్నేహితుడివిగా కాక కొత్తరకంగా అర్థమయ్యావు మామయ్యా. నీకు నామీద ఎంత వాత్సల్యం! కాని నామనసిప్పుడు పూర్తిగా పరిణతిపొందే యువతి మనసులా ఉంది. అబ్బాయి వేషాలు వేసే అల్లరి పిల్లలాగ కాదు. కనుక నామనసులో అంతా నువ్వే నిండిపోయావు. నేను ఆవేశంలో రాయటంలేదు. నీవు నన్ను అర్థం చేసుకున్నావు. నువ్వు వెళ్లాక రెండుగంటల వరకూ నేను ఆ కుర్చీలోంచి లేవలేకపోయాను. నేను నిన్ను అర్థం చేసుకోవటం ఆశ్చర్యం, సంభ్రమం కలిగించింది. ఒకరు నామనసులో నిండిపోవటం ఇంత ఆనందాన్ని, తృప్తిని కలిగిస్తుందా! ఇంత బలాన్ని ఇస్తుందా? నామీద నీకింత వాత్సల్యం, అభిమానం ఉన్నాయని నేను ఊహించలేదు, ఈ క్షణంవరకూ. అది తెలిశాక నేనెంత అదృష్టవంతురాలనో అర్థమయింది. నాకింక దిగులు లేదు, మామయ్యా! నేను మెడిసిన్ పూర్తి చేస్తాను.

నీ
రాజీ

★


**సినిమా పాటలు**

మీరు సినికారులు గా చేరి, నెలకు మంచి ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(A.M.W.)PHAGWARA(N.R)




* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకుబాధలన్నీ తొలగించును సాదా : రు. 3
స్పెషల్ : రు. 5 అదన స్పెషల్ : 8/-
ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయండి.
P. Devee & Co (M-1) Calcutta-40.

RATNAM'S N-OIL
అంగవరములు బలహీనతి చెంది, చిన్నదినచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 సంపేది. ఇందులో స్పెషల్ రకం అర్డింటుగూమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
గులక పేటబిల్డింగ్స్, ఆజంపూరా నం ...
... హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

కాశ్మీర్ శాల్వ
రు. 6/-లకే
ఆకర్షణీయమైన పెద్దసైజు కాశ్మీరు శాల్వ మీరుకోరిన నమూనాలో రు.6 కే పొందండి. పోస్టేజి, ప్యాకింగు రు.1-50 మరి : 2 శాల్వలు ఒకే దఫా కొన్న వారికి పోస్టేజి ఉచితం. 3 శాల్వలు కొన్నవారికి ఒక శాల్వ ఉచితము.
HIND SHAWL HOUSE,
Urdu Bazar (APW) Delhi-6.

అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్
చందన
సబ్బు



వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్.
వసంత్ నగర్ : మదరాసు.